

సూర్య
నేటి దినపత్రిక
గుంటూరు
పల్నాడు
www.suryaa.com
సోమవారం 24 నవంబర్ 2025 - పేజీలు 9


## ప్రేమ, ఆప్యాయత, మనవతా విలువలకు రూపం

# శ్రీ సత్యసాయి బాబా

- ఘనంగా సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

సత్య సాయి స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. విద్యా, వైద్య రంగాలతో పాటు, తాగు నీటి ప్రాజెక్టులు దాహార్తిని తీర్చుతూ సమాజానికి ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందని అన్నారు. బాబా స్వయంగా పాటించి, ఆచరించి చూపారని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని చెప్పారు. పిల్లలకు సత్య సాయి బోధనలు ఎంతగానో తోడ్పడతాయని, తల్లిదండ్రులు తెలియజేయాలన్నారు.



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: సత్య సాయి శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మండల స్థాయి నుండి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్య సాయి సేవా సమితి సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మందవ మోహన కృష్ణ పాల్గొని సత్య సాయి చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన, పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్య సాయి సమాజానికి దిక్సూచి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బాబాను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని సూచించారు. ప్రజలతో ప్రేమగా,

2 లో



## కాపు కార్పొరేషన్‌కు ఏటా రూ. 3 వేల కోట్లు నిధులను కేటాయించాలి

-కాపులకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్లను కల్పించాలి
-కృష్ణా జిల్లాకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహన రంగా పేరును నామకరణం చేయాలి
-కాపు జేఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ డిమాండ్
-వన సమారాధనకు భారీగా తరలివచ్చిన కాపులు

2 లో

మంగళగిరి, మేజర్ న్యూస్: కాపు కార్పొరేషన్ కు ప్రతి ఏటా రూ.3 వేల కోట్లు నిధులు కేటాయించాలని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ అన్నారు. కాపులకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్లను కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ నాయకత్వంలో ఆదివారం వడ్డేశ్వరం లోని గుంటూరు కాలువ గట్టు వద్ద గల బాంబుల నాయుడు తోట లో జరిగిన వనభోజనాల కార్యక్రమం విజయవంతమైంది. పది వేల మందికి పైగా కాపు సోదర,సోదరీమణులు తరలి రావడంతో వన సమరాధన ప్రాంగణం పోటెత్తింది. తొలుత జ్యోతి



## సమాజ సేవే నిజమైన ఆధ్యాత్మికత

- ఎస్పీ బి.కృష్ణారావు

2 లో..

## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

- శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి సేవచేయాలి
- మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు



తెనాలి, మేజర్ న్యూస్ : దేశానికి శాస్త్రవేత్తల అవసరం ఎంతో ఉందని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక వివేకా సెంట్రల్ స్కూల్ ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ప్రారంభ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, ప్రశ్నించేతత్వం పెంపొందించే గత 37 ఏళ్లుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివేకానంద సెంట్రల్ స్కూల్ చైర్మన్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక విద్య, సైన్స్ అండ్

2 లో

## వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు

- ఇరుకుల రామక్రిష్ణ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్
- వాసవిక్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మునగాల చిరంజీవి

నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థద్వారా అంతర్జాతీయంగా 35 దేశాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంటు ఇరుకుల రామక్రిష్ణ తెలిపారు. పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులోగల విజయకుమార్ కల్యాణ మండపంలో జరిగిన 21వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంటు ఇరుకుల రామక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

2 లో



## రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సిద్ధం

- స్టేడియంను పరిశీలన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలురు %డ% బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఏర్పాట్లను ఆదివారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. గ్రౌండ్ స్థితిగతులు, మార్కింగ్, గ్రాస్ క్వాలిటీ, డ్రెస్సింగ్ రూమ్స్, దర్శకుల గ్యాలరీ తదితర సౌకర్యాలను ఆయన స్వయంగా

వివరాలు 2లో...

# కండరాల సమస్యలను ఫిజియోథెరపీతో అధిగమించవచ్చు

**– డాక్టర్ షేక్ మస్తాన్ వలి, ఫిజియోథెరపిస్ట్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మధుమేహ బాధితుల్లో తరచుగా సంభవించే ఫ్రోజెన్ షోల్డర్ లాంటి కండరాల సమస్యలకు ఫిజియోథెరపీ చక్కటి పరిష్కార మార్గమని ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ షేక్ మస్తాన్ వలి తెలిపారు. ఆదివారం ఎస్.హెచ్.ఓ హైపర్ టెన్షన్, డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన శిబిరానికి మానవత మెడికల్ క్యాంప్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు చెయ్యి పైకెత్తలేకపోవడం, తలను దువ్వుకోలేకపోవడం, వీపు తుడుచుకోలేకపోవడం, రోజువారీ పనులు చేసుకోవడంలో కలిగే ఇతరత్రా ఇబ్బందులు సాధారణంగా కండరాల సమస్యతో తలెత్తుతాయని, ఇలాంటి ఇబ్బందులను ఫిజియోథెరపీలో ఎక్సర్ సై జులు ,ఐ ఎఫ్ టి, అల్ట్రా సౌండ్, ఎలక్ట్రో థెరపీ, హాట్ ప్యాక్ లాంటి పద్ధతుల ద్వారా అధిగమించవచ్చని తెలిపారు. షుగర్ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవడమే అన్నిటికంటే ఉత్తమ మార్గమని, కండరాల్లో గల నరాలు ఒత్తిడికి లోనైనప్పుడు తలెత్తి నొప్పులకు ఫిజియోథెరపిస్ట్ తగిన పరిష్కార మార్గాలను సూచించగలరని పేర్కొన్నారు. మధుమేహ బాధితులు క్రమం తప్పకుండా మట్టి రోడ్డుపై నడక కొనసాగించాలని, సర్వైకల్ స్పాండిలైటిస్ మరియు నడుం నొప్పితో బాధపడేవారు బల్లపరుపుపై నిద్రించాలని, బరువులు ఎత్తకుండా ఉండాలని, ముందుకు వంగేటప్పుడు జాగ్రత్త వహించాలని, అన్నిటికీ మించి పలు రకాల కండరాల సమస్యలకు తగినంత విశ్రాంతి అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం హాజరైన మధుమేహ వ్యాధిగ్రస్తులకు వాళ్ల సమస్యలకు సంబంధించి చేయవలసిన ఎక్సర్ సై జులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్. హెచ్ ఓ.మేనేజర్ పి నిర్మలా రాణి, దంత వైద్యులు డాక్టర్ చల్లా చైతన్య, మానవత కోశాధికారి టీవీ సాయిరాం, సభ్యులు చావా శివాజీ, లక్ష్మీ సామ్రాజ్యం, మేకల రామారావు, గడల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం వెబ్ సైట్ లో పిజి ఆర్ ఎస్ అర్జీలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మీకోసం వెబ్ సైట్ లో పిజి ఆర్ ఎస్ అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలను మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కోరారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కళ్యాణం శ్రీనివాస్ నియామకం

**– శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత గంధం మల్లయ్య**



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియామకాలలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్‌ను ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఈ నియామకంతో జనసేన వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది. పరిపాలనా అనుభవం, వ్యవహారదక్షత కలిగిన వ్యక్తిగా కళ్యాణం శ్రీనివాస్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరుండగా, పోలీస్ శాఖ అభివృద్ధి కోసం ఆయన పనిచేస్తారనే నమ్మకం జనసేన నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య కళ్యాణం శ్రీనివాస్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే కళ్యాణం శ్రీనివాస్ నియామకం పార్టీ గౌరవాన్ని మరింత పెంచింది. ఆయన నాయకత్వంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మరింత అభివృద్ధి సాధిస్తుంది అని గంధం మల్లయ్య తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం కొత్త చైర్మన్ పనిచేయాలని ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



జనసేన నేత గంధం మల్లయ్య



# కూటమి బలోపేతానికి కృషి చేయాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఏ పార్టీలో అయినా సరే కష్టపడి పని చేసే వారికి ఆ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. కూటమి ప్రభుత్వం బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ఆమె సూచించారు. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గుంటూరు శివారు బుడంపాడు గ్రామానికి చెందిన చింత రేణుక రాజు నియమితులైనారు. ఈ సందర్భంగా గుంటూరు నగరం పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన నాయకులతో కలిసి రేణుక రాజు ఎమ్మెల్యే మాధవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేణుకా రాజు కూడా పార్టీ బలోపేతానికి ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్ పదవి రావడం నాకు చాలా ఆనందంగా ఉందని... నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, కూటమి పెద్దలకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను అని రేణుకా రాజు అన్నారు. నాపై మీరు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆళ్ల హరి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ కార్యక్రమాలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని కొమరపుడి గ్రామానికి చెందిన చైతన్య – వెంకట ఠాగూర్ రెడ్డి ల నిశ్చితార్థ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**గొలమారి వారి నిశ్చితార్థ వేడుకల్లో..**

ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన గొలమారి వెంకట రామిరెడ్డి – విజయ లక్ష్మీ ల కుమార్తె కవిత రెడ్డి – ద్వారకానాథ్ రెడ్డి ల నిశ్చితార్థ వేడుకలలో సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి, నకరికల్లు వైఎస్సార్సీపీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి,రాజుపాలెం మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు.






# సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఎన్ ఎస్ ఎస్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పెద పలకలూరు గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరాన్ని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆఫీస్ నుండి ప్రొఫెసర్ దివితేజ మూర్తి ఆదివారం సందర్శించారు. శిబిర కార్యకలాపాలను సమీక్షించి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు మరియు గ్రామ ప్రజలతో సత్సంభాషణ జరిపారు. శిబిరంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహనా కార్యక్రమాలు, శుభ్రత కార్యక్రమాలు, అలాగే విద్యార్థుల చురుకైన పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమాజ అభివృద్ధికి సేవ చేయాలనే భావనను పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు. సమాజ సేవ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, మనోబలం పెంపొందించడంలో ఎంతో కీలకమని వివరించారు. గ్రామ ప్రజలతో చర్చలు జరిపి, వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకుని, శిబిరం నిర్వహణ పట్ల ప్రశంసలు తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సి.హెచ్ అంకపనాయుడు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, ప్రొఫెసర్ దివితేజ మూర్తి తమ విలువైన సమయాన్ని కేటాయించి శిబిరాన్ని ప్రోత్సహించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# 30న ఎస్ఎఫ్ఐ 50వ జిల్లా మహాసభలు

**– పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు**




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా బ్రాడీపేట ఉన్న ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కిరణ్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 50వ మహాసభలు గుంటూరు నగరంలో నవంబర్ 30 తేదీ జరుగుతుంది. దీనిలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొంటారు. విద్యారంగ సమస్యలపై, విద్యారంగా అభివృద్ధి కోసం పలు విషయాలు మాట్లాడుకోవడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నెర కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని యువగళం పాదయాత్రలో తను ఇచ్చిన హామీలు కోసం ఆలోచించడం లేదని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని జూనియర్ డిగ్రీ కళాశాల కళాశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకానికి వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను 100% ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అమ్మడాన్ని వ్యతిరేకించారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను కోరుతున్నామము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ దాసరి,సౌమ్య, నగర ఉపాధ్యక్షులు సుర్జిత్, నవీన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, వెంకీ, కమిటీ సభ్యులు గోపి, జిష్ణు, లోకేష్, నశీర్, ఫర్హాన్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో చంద్రబాబుకు జాతీయస్థాయిలో మంచిపేరు

**- శాసనసభ్యులు ప్రత్తిపాటి**



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయకత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరుందని, ప్రజలకుఅత్యవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల్లో కూటమిప్రభుత్వం రాజీ పడబోదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.యడ్లపాడు మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్లు, డ్రైన్లు, రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి.. రూ.2.23 కోట్లతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మైదవోలు గ్రామ మంచినీటిచెరువులో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్ లైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్నిఅప్పులపాలుచేసి మొత్తం ఖజానా లూఠీ చేసినా కూడా కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతి పదికన పనులుపూర్తిచేయించారని ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.గతప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన వారు యడ్లపాడుమండలంలో ఏనాడూ ఒక్క రోడ్డుపై చిన్న గుంతను కూడా పూడ్చలేదని, అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఫిరంగిపురం-లింగారావు పాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తిచేయలేదన్నారు. ఐదేళ్లలో పనులు చేయని వైసీపీని, ఆ పార్టీ నాయకుల్ని పట్టుకొనివేలాడేవారు పనిచేసేవారిపై నమ్మకం ఉంచాలని, కూటమిప్రభుత్వం చేస్తున్న మంచిపై ఆలోచించాలని ప్రత్తిపాటిసూచించారు. 17 నెలల పాలనలో అధికారులసాయంతో అన్ని మండలాల్లోరోడ్లనిర్మాణం ప్రారంభించి, చాలావరకు పూర్తిచేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టామన్న ప్రత్తిపాటి.. బోయపాలెం %-% చెంగిజ్ ఖాన్ పేట మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు-ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కనీసం గ్రామాల రోడ్లపై కూడా తట్ట మట్టి వేయలేదని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు గ్రామస్తులంతా ఐక్యంగా ఒకతాటిపై నిలిచి అభివృద్ధికి సహకరించడాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. యడ్లపాడులో తహసీల్దార్ కార్యాలయం నుంచి నేషనల్ హైవేవరకు ఉన్న రోడ్డు విస్తరణ పూర్తయిందని, దానిపక్కనే డ్రైన్ల నిర్మాణ పనుల్ని నేడుప్రారంభించామన్న ప్రత్తిపాటి ప్రజల సౌకర్యానికి ఇబ్బంది కలిగిస్తూ,



కొందరు రోడ్లనుఆక్రమించడం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, రామారావు, వేంకట రత్తయ్య, పోపూరి రాఘవయ్య, నక్కా పోతురాజు, నక్కా కోటేశ్వరరావు, తోకల రాజేష్, సాధినేని సుధీర్, మురకుట్ల శ్రీధర్ కుమార్, కనపర్తి లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగేశ్వరరావు , కట్టా శ్రీహరి రావు, ఎమ్మార్వో విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత, సిఆర్డిఏ ఏఈ , అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ..!

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవసేవ అని భావించి, ఆ సిద్ధాంతంతోనే శ్రీ సత్య సాయి ట్రస్ట్ సేవలను ప్రపంచం మొత్తం కొనసాగిస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం మాచర్ల పట్టణం, సొసైటీ కాలనీలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు శ్రీ భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వేదికపై ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.., ఎక్కడో అనంతపురం మారుమూల జన్మించి బాల్యం నుంచే ఆధ్యాత్మిక చింతనతో భగవాన్ సత్యసాయి జీవితాన్ని సాగించి ఎన్నో లక్ష పేద కుటుంబాల్లో వెలుగులు నింపారని వివరించారు. ప్రతి విద్యార్థి గొప్పగా విద్యనభ్యసించి.., ఉన్నతంగా ఎదిగి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఉచితంగా విద్యా, వైద్యం, అనేక సేవా కార్యక్రమాలతో సత్యసాయి బాబా వారు నిర్మించిన ఆధునీక సామాజీక దేవాలయంలో ఎంతో మంది ఆధరణ పొందుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ కూటమి పార్టీ నాయకులు, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి త్రో బాల్ జట్ల ఎంపిక

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి మహిళల, పురుషుల త్రో బాల్ జట్ల ఎంపిక స్థానిక వివేకానంద సెంట్రల్ స్కూల్లో ఆదివారం జరిగాయి. ఈ సెలక్షన్స్ లో ఎంపికైన జట్లు జనవరి 1, 2, 3 తేదీలలో మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సెలెక్షన్ లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం మరియు వివేక సెంట్రల్ స్కూల్ గుంటూరు జిల్లా త్రో బాల్ అసోసియేషన్ లు సంయుక్తంగా నిర్వహించారు. సెలెక్షన్ కి 30 మంది మహిళలు, 25 మంది పురుష లు హాజరయ్యారు. రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి ఎన్నికైన జట్టు మధ్యప్రదేశ్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలవాలని క్రీడాకారులని ఆశీర్వదించారు. కార్యక్రమంలో



వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

**- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజల కోసమే పుట్టిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధంతో పాటు వారి కష్టసుఖాలలో నేరుగా మమేకమైన పార్టీగా వైయస్ జగన్ పార్టీని తీర్చిదిద్దారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని 40వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ జానీ అహ్మద్ ఆదివారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్ జానీని లేళ్ళ అప్పిరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఆవిర్భావం నుంచి షేక్ జానీ పార్టీ జెండా భుజాన మోస్తూ అన్ని కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. జానీ నేతృత్వంలో 40వ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, ఖాన్, స్థానిక పార్టీ నేతలు మాబు బాషా, మురళి, చిన్న, జనార్ధన్, కరీమా, ఇమామ్ షా, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేని వెంకమ్మకు నివాళి

**గురజాల, మేజర్ న్యూస్ :** గురజాల మండలం పులిపాడు గ్రామం నందు ఇటీవల మరణించిన కొమ్మినేని వెంకటేశ్వర్లు అమ్మ కీ:శే కొమ్మినేని వెంకమ్మ చిత్రపటానికి నివాళుర్పించి అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించిన టి. టి. డి పాలకమండలి సభ్యులు శ్రీ జంగా కృష్ణమూర్తి మరియు గమలపాడు సర్పంచ్ శ్రీ జంగా సురేష్ అలాగే గురజాల మండల కన్వీనర్ జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ నివాసంలో టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మరియు తెలుగుదేశం పార్టీ నాయకు తో సమావేశం అవటం జరిగింది.



# ఘనంగా ఏపియూడబ్ల్యు జే ఆత్మీయ సమావేశం



**యడ్లపాడు,మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఏటా నిర్వహించే కార్తీక సమారాధన కార్యక్రమంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పురుషోత్తమపట్నం శివారులో ఉన్న ఉసిరిక తోటలో సభ్యులందరూ ఆత్మీయంగా కలుసుకొని చర్చించుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ కార్యాచరణ గురించి అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం హాస్యఛలోక్తులతో సరదాగా గడిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అన్నల దాసు శేషగిరిరావు నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులను ఘనంగా సత్కరించుకున్నారు. సత్కారం అందుకున్న వారిలో జిల్లా కమిటీ సభ్యులు పుల్లగూర భక్తవత్సలరావు, షేక్ జిలాని, చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నార్నే బాబ్జీరావు, చుండూరి మల్లికార్జునరావు, పాత్రికేయులు నర్రా వెంకట్రావు, మాలెంపాటి నారాయణస్వామి, షేక్ హసన్‌వలి, ఉప్పాల బాలు, కాట్రు శ్రీనివాసరావు, షేక్ అల్లాబక్షు, వంకాయలపాటి శ్రీధర్‌కుమార్‌ను సభ్యులందరూ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సదా వారి సేవలు యూనియన్‌కి అందించాలని సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలంటూ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వైవీబి శ్రీనివాసరావు, అందెల శివబాబు, మల్లాల కోటేశ్వరరావు, పావులూరి బ్రహ్మానందం, పోపూరి వెంకట్రావు, దోరడ్ల మల్లికార్జునరావు, గడ్డం విజయ్, కాకుమాను వెంకట్, డాక్టర్ పుల్లగూర సుధీర్, చుక్కా విజయ్, పుల్లగూర ప్రసన్న, ఆరుమళ్ల నాగచౌదరి, పోపూరి నాగచౌదరి, షేక్ మస్తాన్‌వలి, వాసు, ఎస్కె ఫయాజ్, పాలికి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్



- నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్
-గెలుపొందిన విజేతలకు రూ. 3 లక్షలు, రూ. 2లక్షలు, రూ. లక్ష బహుమతులు ప్రధానం
-మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే అర్హులు

మంగళగిరి, మేజర్ న్యూస్: జనవరి 23 తేదీన మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతి ఏటా నిర్విస్తున్నట్లే ఈ ఏడాది కూడా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ లీగ్-4లో 120 టీమ్‌లు పాల్గొనున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. లోకేషన్ తేదీలు త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హెూటల్ డి డేవ్, వీ వైబ్ ఈవెంట్స్ సంస్థలు వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రతి మ్యాచ్ కి రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 50 వేలు వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 తాడిబోయిన మహేష్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు నవంబర్ 30వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 6303097355 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ఎంట్రీ ఫీజు లేదన్నారు. మొత్తం 15 మంది ఆధార్ కార్డు జీరాక్స్, ఓటర్ కార్డు జీరాక్స్ మరియు లేటెస్ట్ ఫోటోను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయములో అందజేయాలన్నారు. ఆఫీసులో సబ్మిట్ చేసిన లిస్ట్ లో ఎటువంటి మార్పులు చేయడానికి అవకాశం లేదన్నారు. ఒక జట్టులో ఉన్న క్రీడాకారుడు మరొక జట్టులో ఆడడానికి అనుమతి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని వెంకటరావు, దాసరి కృష్ణ, కేసంనేని శ్రీ అనిత, జవ్వాది కిరణ్ చందు, ఆరుద్ర భూలక్ష్మి, బత్తుల హరిదాసు, ఎండీ ఇబ్రహీం, తాడిబోయిన భాస్కర్, మంచికలపూడి వైష్ణవి, గాజుల శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, అందె మురళీ, గుత్త కిషోర్, తాడిబోయిన మహేష్, కొప్పుల మధుబాబు, మన్నం అశోక్, షేక్ ఖాసీం బాబు, దేవరకొండ మహేష్, ఈపూరి జయకృష్ణ, వంగర హనుమాన్, నన్నపనేని ఉదయ్, గోలి సాయి కిరణ్, మన్యం రవి, కిరణ్ మున్నా, కోలంటి అశోక్, షేక్ నాగూర్ వలి, దాసరి హరి కృష్ణ, దాసరి సునీల్, తోట గౌరీ శంకర్, కర్రి రమేష్, పిన్నిబోయిన నరేంద్ర, షేక్ ఆరిఫ్, జాలాది సందీప్, గుడివాడ రాజేష్, గంటా దుర్గా ప్రసాద్, అబ్దుల్లా ఖాన్, బొర్రా శ్రీకాంత్, మర్రి ఏసుబాబు, కుశ్వంత్, దావులూరి అనిల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సామ్రాజ్యంకు నివాళి





**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు మండలం చినపలకలూరు మాజీ సర్పంచ్ బందలపాటి సామ్రాజ్యం సంతాప సభ కార్యక్రమం ఆదివారం ఆమె స్వగ్రామంలో ఘనంగా జరిగింది. సందర్భంగా సామ్రాజ్యం చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్పంచ్ గా గ్రామానికి ఆమె అందించిన సేవలను కొనిఆడారు. మంచితనం, క్రమశిక్షణకు మారుపేరుగా సామ్రాజ్యం ఉండేదని పలువురు గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే క్రమశిక్షణ, సేవా గుణం, మంచితనం తో ఇంద్ర బ్రదర్స్ కూడా ప్రజలతో మమేకం అవుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా సామ్రాజ్యం కుమారులు బందలపాటి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు (ఇంద్ర బ్రదర్స్) లను పరామర్శించినారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు మేకతోటి సుచరిత, అంబటి రాంబాబు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, టిడిపి నాయకులు దేగల ప్రభాకర్, జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఆళ్ల హరి, చింత సుబ్బారావు, , మాజీ జెడ్పిటిసి కొలకలూరి కోటేశ్వరరావు, పొన్నెగంటి వాసు, వైసిపి నాయకులు ఆళ్ల రవి దేవరాజు, నాగరాజు, అంగడి శ్రీనివాసరావు, పిల్లి మేరీ, బాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ సి ఆర్ ఎం పాఠశాలలో ఉపాధ్యాయుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక తెనాలిలో గల మారిస్ పేటలోని ఎన్ సి ఆర్ ఎం హైస్కూల్ డీఎస్సీ 2000 బ్యాచ్ ఉపాధ్యాయులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరిముల్లా ఆధ్వర్యంలో.15 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను మొమెంటో, శాలువా లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపూర్ణ, సోమశేఖర్, రాజకిషోర్, పాలపర్తి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, కాత్యాయని, హబీబ్ భాషా, సాయి ఫరీద్, బత్తుల శ్రీనివాసరావు, నరేష్ కుమార్, భాస్కర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, కరుణల పరమధామం సత్యసాయి జ్యోతి

- జయంతి సందర్భంగా డాక్టర్ త్రివేది నివాళి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** ప్రేమ, కరుణ, శాంతి, సర్వమత సమ్మేళనయి ఈ సత్యసంగా నిలిచిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆధ్యాత్మికత నిండిన వాతావరణం నెలకొంది. కోట్లాది మంది ఆరాధించే ప్రత్యక్ష దైవంగా భావించే సత్యసాయి బాబా చూపిన మానవతా మార్గం నేటికీ ప్రపంచానికి నిత్యస్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ పుణ్య సందర్భంగా సత్యసాయి బాబా చేసిన ఆధ్యాత్మిక బోధనలు, సామాజిక సేవలను స్మరించుకుంటూ వెల్దుర్తి శ్రీ సాయి రంగనాథ నర్సింగ్ హెూమ్ వైద్యుడు డాక్టర్ త్రివేది అంజలి ఘటించారు. ప్రేమా, కరుణా, శాంతి, సేవ ఇవే సత్యసాయి బాబా చూపిన దివ్యజ్యోతి. సర్వమత సమ్మేళనానికి ఆయన నిజమైన ప్రతిరూపం. మానవత్వమే మహా మతమని ఆయన ప్రపంచానికి బోధించారని డాక్టర్ త్రివేది పేర్కొన్నారు. సత్యసాయి బాబా స్థాపించిన ఉచిత వైద్య, విద్య, శుద్ధజల సేవా సంస్థలు లక్షలాది మందికి మనోబలం, జీవనబలం అందిస్తున్నాయని ఆయన అన్నారు. బాబా చూపిన ప్రేమపథం సమాజాన్ని శాంతి, సేవల దిశగా నడిపించే శక్తిగా నిలుస్తుందనిఆయన అభిప్రాయపడ్డారు. జయంతి సందర్భంగా భక్తులు సేవా కార్యక్రమాలు, భజనలు, అన్నదానాలు నిర్వహిస్తూ బాబా ఆశీస్సులను కోరుకుంటున్నారు. సత్యసాయి స్ఫూర్తి సమాజంలో మరింత ప్రేమ, మానవతా విలువలు వికసించాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.





## కలెక్టరేట్లో శ్రీ సత్యసాయి 100వ జయంతి వేడుకలు

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్** కలెక్టరేట్ నరసరావుపేట కలెక్టరేట్లో రాష్ట్ర పండుగగా భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ మురళి, ఆర్డీఓ మధులత, తహశీల్దార్ వేణు తదితర అధికారులు పాల్గొన్నారు. భగవాన్ సత్యసాయి సేవా సిద్ధాంతాలను స్మరించుకుంటూ బాబా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, తన సందేశం వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రేమ, కరుణతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో గొప్పస్థానం సంపాదించిన ఆధ్మాత్మిక రూపంగా సత్యసాయి నిలిచారని సత్యసాయి భోధనలు విశ్వశాంతికి మార్గం చూపాయని, అలాంటి గొప్ప వ్యక్తి శతజయంతి ఉత్సవాల్ని జాతీయ, అంతర్జాతీయ ప్రముఖు ల సమక్షంలో జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా బృందం సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు.

# సరికొండకు సన్మానం





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భట్రాజు కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా ఎంపిక కాబడిన సరికొండ వెంకటేశ్వరరాజు ఆదివారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా సరికొండను శాలువాతో సన్మానించారు. నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని, భట్రాజు సామాజిక వర్గ అభివృద్ధి కృషి చేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు (మల్లి బాబు)ను అయన నివాసంలో సరికొండ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సరికొండ వెంకటేశ్వర రాజును మల్లి ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు, నియోజకవర్గ నాయకులు తదితరులున్నారు.

# సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభించిన మక్కెన మల్లికార్జున్ రావు






**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం లో సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మక్కెన మల్లికార్జున రావు పాల్గొని ప్రారంభించారు. వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో కరెంట్ ఆఫీస్ సమీపంలో 50 పడకల సౌకర్యాలతో నిర్మితమైన సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది వినుకొండ మాజీ శాసనసభ్యులు జి డి జి సి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు అలాగే నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ "వినుకొండ నియోజకవర్గంలోనే అతి చేరువలో అత్యాధునిక వైద్య సేవలను అందించే విధంగా సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించబడడం వినుకొండ వాసిగా నాకు ఎంతో గర్వకారణం. ప్రజలకు అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందించే కేంద్రంగా ఈ ఆస్పత్రి రూపుదిద్దుకోవాలి. డాక్టర్ అన్నా మణికంఠ సురేష్ గారు (కిడ్నీ, మూత్ర సంబంధిత వ్యాధుల శస్త్రచికిత్స నిపుణులు – అంద్రాలజీ, గర్భధారణ వ్యాధుల ప్రత్యేక నిపుణులు) ప్రజలకు మెరుగైన వైద్యం నిరంతరం అందించి, ప్రజల ఆదరణను పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే స్త్రీరోగ, ప్రసూతి వైద్య నిపుణులు – ఇన్ఫెర్టిలిటీ, IVF స్పెషలిస్ట్ డాక్టర్ అన్నా మృదుల తేజస్వి (గ్రంధి) మహిళలకు మరియు అనారోగ్యంతో ఉన్న వారికీ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.

## కడుపు నొప్పితో వెళితే.. కాటికి పంపిన వైద్యులు





**వినుకొండ మేజర్ న్యూస్ :** కడుపు నొప్పితో ఆసుపత్రికి వెళ్లిన మహిళను కాటికి పంపారు అక్కడ వైద్యులు. భర్త యోగయ్య, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం ప్రకాశం జిల్లా పొట్లపాడు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మి (20) కడుపు నొప్పితో బాధపడుతూ వినుకొండ పట్టణంలోని మాధవ హాస్పిటల్ కి వెళ్లారు. అక్కడ వైద్యురాలు లక్ష్మికి వైద్యం చేసి సాయంత్రం వరకు సెలైన్ పెట్టి మందులు ఇచ్చి పంపించారు. ఇంటికి వెళ్లిన లక్ష్మీ శనివారం సాయంత్రం వైద్యులు మందులు వేసుకున్న కాసేపటికి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందారు. వైద్యురాలు నిర్లక్ష్యంగా చికిత్స చేయటం వలనే తన భార్య నిండు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ మృతదేహంతో ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. నిర్లక్ష్యం వైద్యం వికటించి తన భార్య ప్రాణాలను బలి కొన్నారని ఇటువంటి వైద్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేతకాని వైద్యం చేసి లక్ష్మీని చంపేసిన వైద్యురాలు లైసెన్స్ రద్దుచేసి, ఆసుపత్రిని సీజ్ చేయవలసిందిగా వారు డిమాండ్ చేశారు. చిన్న కడుపునొప్పితో నడుచుకుంటూ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని వైద్యులు ఇచ్చిన మందులతో ఇంటికి వెళ్లి టాబ్లెట్లు వేసుకోగానే తన భార్య మృతి చెందిందని, మృతికి సంబంధించిన కారణాలు తేల్చాలని మృతురాలి కుటుంబ సభ్యులు వైద్యులను నిలదీస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి లక్ష్మీ మృతికి కారణమైన వైద్యురాలను అరెస్టు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ సత్యసాయి బాబా వందవ జన్మదిన వేడుకలలో

### – గురజాల శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని జానపాడు రోడ్డు లో గల శ్రీ సత్యసాయి మందిరంలో ప్రస్తుతం జరుగుతున్న సత్య సాయి బాబా వందవ వ జన్మదిన వేడుకల పూజ కార్యక్రమాలకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మునిసిపల్ చైర్మన్ కొత్త వెంకటరమణ సుబ్బారావు గారి దంపతులు, ఆలయ కమిటీ పెద్దలు, ఘన స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి తీర్థప్రసాదాలు శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కి అందజేశారు. శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య పెద్దలు వనజ సాంబశివరావు, పాండురంగ శ్రీను, వంగర కోటేశ్వరరావు, సయ్యద్ అమీర్ అలీ, వసుమర్తి సుబ్రమణ్యం, గుండా రామారావు, జూలకంటి సుబ్రహ్మణ్యం, కొత్త శివయ్య, మద్దాలి సుబ్బయ్య, కట్టమూరి శంకర్రావు, సేగు రమేష్, గుండా గురవయ్య, వంశీ మెడికల్ పూర్ణ, జుజ్జూరి పుల్లారావు, గర్రె నాగేశ్వరరావు, ఓబులు శెట్టి రవి, దేవరపల్లి శ్రీను తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం



**తెనాలి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం సోమవారం స్థానిక మారిసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుతుందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు తెలిపారు. ఆదివారం తెనాలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పరిశీలకులు సౌమ్యరెడ్డి, పాలకవర్మ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెనాలి పట్టణ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు, నాయకులు పెనుగొండ శివకుమార్, స్టీవెన్ బాబు కృష్ణ, శంకర్రావు, దేవా, కోటేశ్వరరావు శీను మల్లికార్జున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శబరిమలకు, శ్రీశైలం బయలుదేరిన అయ్యప్ప, శివయ్య స్వాములు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీకి చెందిన మాల ధరించిన అయ్యప్ప, శివయ్య స్వాములు ఆదివారం శబరిమల శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాలనీ నుండి మద్దు లక్ష్మయ్య, కొర్రపాటి లక్ష్మీ కోటి, గద్దే శివ, తాడిగిరి కాసులు, తాడిగిరి హుస్సేన్ అయ్యప్ప స్వామి లు మరికంటి శివ, బత్తుల తిమోతి, జక్కి హనుమంతరావు, జక్కినాని శివ స్వాములు అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో ఓం నమశ్శివాయ అంటూ గ్రామంలో ర్యాలీ చేసుకుంటూ ప్రత్యేక వాహనం ద్వారా శబరిమల, శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్వాములకు గ్రామస్తులు హారతులు టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శరణు ఘోషలతో మాచవరం మారు మోగింది అనంతరం ప్రత్యేక వాహనం ద్వారా అయ్యప్పలు శబరిమల, శివయ్యలు శ్రీశైలం బయలుదేరి వెళ్లారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

### సతీ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతిని మానవ జీవిత పరమార్థంగా బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు నరసరావుపేటలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, సతీమణి డాక్టర్ చదలవాడ సుధా రాజేశ్వరి లు పాల్గొన్నారు. ప్రేమతత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వం అని ప్రపంచానికి చాటి చెప్పిన శ్రీ సత్యసాయి బాబా విద్య, వైద్యం, ప్రజావసతి సౌకర్యాలను ఉచితంగా అందించి సేవాభావమే దైవత్వం అని ఆచరణలో చాటిన మహనీయుడని భక్తులు కొనియాడారు. భగవాన్ చూపిన సేవామార్గంలో నడుస్తూ ప్రజలకు అంకితమై సేవచేస్తున్న కోట్లాది మంది భక్తులే నేడు సత్యసాయి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు భక్తులను ఆదర్శవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. శతజయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబా ఆశయాలను స్మరించుకున్నారు.

## నేడు శిరిగిరిపాడులో రైతన్న మీ కోసం..!



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమాన్ని పరమావధిగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు "రైతన్న మీ కోసం" కార్యక్రమం సోమవారం శిరిగిరిపాడు గ్రామంలో నిర్వహించను న్నారు. ఈ మేరకు శానస సభ్యుల కార్యాలయం ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఉదయం 8.30 గంటలకు శిరిగిరిపాడు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించి, రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, సాయం, మార్గదర్శక సూచనలు తెలియజేయనున్నారు. రైతులు, గ్రామస్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవాలని శానస సభ్యుల కార్యాలయం కోరింది. రైతులను రాజులుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాల్లో ఇదొకటిగా అధికారులు పేర్కొన్నారు.

## బాలికల వసతి గృహానికి సిరి సేవా సంస్కృతి ట్రస్ట్ యొక్క దాతృత్వం



**తెనాలి మేజర్ న్యూస్ :** విద్య వినయంతో పాటు సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక జేఎంజే కళాశాల వద్దనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహంలో సిరిసేవా సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1 లక్ష విలువ చేసే వాటర్ ఆర్వో ప్యూరిఫైయర్, సీలింగ్ ఫ్యాన్లు, పుస్తకాలు, పెన్నులు, నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యలో రాణించి పదిమందికి సహాయపడే విధంగా ఉండాలని, సిరి సేవా సంస్కృతి ట్రస్ట్ సభ్యులు కూడా ఎంతో కష్టపడి విద్యను అభ్యసించి ఒక స్థాయికి వచ్చారని చెప్పారు. గత పదేళ్లుగా ట్రస్టు ద్వారా సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆర్.నాగ రమేష్, జొన్నాదుల శివరామకృష్ణ, నందిపాటి ప్రశాంత్, గోగిరెడ్డి ప్రతాపరెడ్డి, బియ్యపు పవన్ కుమార్, జొన్నాదుల రాహుల్, గడ్డం చెన్న కేశవులు, జొన్నాదులు సురేంద్రమోహన్, అద్దంకి అమరేశ్వర రావు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బిక్షాలు హాస్టల్ వార్డెన్ గడ్డం సరోజిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న

### – గురజాల శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి బైపాస్ రోడ్డు నందు ప్రమాదం జరిగి ఇద్దరు వ్యక్తులకు గాయాలు అవ్వటంతో అటుగా వెళ్తున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రమాదాన్ని గమనించి తన కాన్వాయ్ ని నిలిపి క్షతగాత్రులను అంబులెన్సు ఎక్కించి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టి, మెరుగైన వైద్య సహాయం అందించాలని తక్షణ సాయం కోసం క్షతగాత్రులకు పది వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు.

## తాడేపల్లి లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి వడ్డేశ్వరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై ఖాజావలి తెలిపారు. గత మూడు రోజుల నుంచి వడ్డేశ్వరం ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి యాచిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి సుమారు 60 సంవత్సరాలు ఉంటాయని, నలుపు రంగు టీషర్టు, ఖాకీ రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ఖాజావలి కోరారు.

## కుందారం లను కట్టడి చేయని పంచాయతీ



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** వరహాల గుంపుతో . దుగ్గిరాల గ్రామంలో ప్రజలు బెంబేలెత్తుతున్నప్పటికీ ,పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు లబోదిబో మ0 టున్నారు .పందుల గుంపు ఇళ్ల మధ్య తీష్ట వేసి ఒకదాని వెంట ఒకటిగా సందుల మధ్య ,గొందుల మధ్య, ఇండ్ల ముంగిట తిరుగుచూ ప్రజలకు అసౌకర్యం కలుగజేస్తున్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పారిశుధ్యం పై దృష్టిపెట్టిన పంచాయతీ అధికారులు వరహాల గుంపు పై దృష్టి పెట్టకపోవడం ఏమిటం.టూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శుభ్రత కన్నా అశుభ్రత గా పందుల. గుంపు వలన ఎక్కువగా ఉంటుందని కనీసం బయటకు వచ్చేందుకు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , అధికారులకు పలుమార్లు విన్నవించిన పందుల గుంపు పై చర్యలు శూన్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . జిల్లాలో దుగ్గిరాల ఉత్తమ పంచాయతీ గా అవార్డు వచ్చినప్పటికీ ఒకవైపు పారిశుధ్య 0, మరోవైపు వరహాల గుంపుతో ప్రజలు కలత చెందుతున్నప్పటికీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు . నివాసాల మధ్యనే నివసిస్తున్నందున వలన వైరస్. వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడతారని తెలిసినప్పటికీ ఇటు పంచాయతీ అధికారులు, అటు మండల అధికారులు పట్టించుకోవడం లేద 0టూ లబోదిబో మంటున్నారు . పందుల గుంపును గ్రామ చివరలో తాత్కాలికంగా. ఉండే విధంగా పందుల యజమానులకు హెచ్చరికలు చేయవలసి ఉండగా, అధికారులు పూర్తిగా వదిలివేయడంతో పందుల బెడద గ్రామాల్లో అధికంగా ఉంటుంది . వేలాపాల లేకుండా రోడ్లు వెంబడ పందుల గుంపు స్వైర విహారం చేయడంతో చిన్నారులు సైతం భయభ్రాంతులకు గురవుతున్నారు .గుంపులు గుంపులుగా రావడం రోడ్ల వెంట ఒకటిగా. తిరుగుచు అశుభ్రం చేయడంతో ప్రజలు ఛీ త్కరించుకుంటున్నారు. వ తక్షణమే కుందారం ల గుంపులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ ప్రజలు పదేపదే కోరుకుంటున్నాను.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మ దినోత్సవ వేడుకలు




**దుగ్గిరాల,మేజర్న్యూస్:**దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జన్మదినోత్సవం సందర్భంగా మండల కార్యాలయంలో చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం కు డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, దుగ్గిరాల. మండల గ్రామాల వీఆర్వోలు కే, అనిల్ ,సిహెచ్ ప్రభాకర్ రావు ,పంచాయతీరాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. లోకం భాస్కరరావు**



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలని, బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకం భాస్కరరావు కోరారు .మావోయిస్టు ఉద్యమాన్ని సమూలంగా నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం న్యాయ విచారణ లేకుండా సాక్షాలు లేకుండా న్యాయవ్యవస్థను పక్కనపెట్టి ఆపరేషన్ కగారు పేరుతో చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టడం అనైతికమని ఓ ప్రకటనలో ఖండించారు. జనజీవన స్రవంతిలోకి వస్తామని చర్చలకు సిద్ధమని చెప్పిన ,కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ గిరిజనులకు చెందాల్సిన ఖనిజసంపదను ,అటవీ సంపదను కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకు ప్రయత్నాల్లో భాగమే అడవులను జల్లెడ పట్టి అమాయక గిరిజనుల ప్రాణాలు తీయడం అన్యాయమని భాస్కరరావు ఆరోపించారు..

## పలు దుకాణాలలో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**నరసరావుపేటలో లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో పట్టణం లోని మార్కెట్లో పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులకు ఖచ్చితమైన తూకం, వ్యాపార సంస్థలలో ఉపయోగించే తూకాలు, వాటి ముద్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ఘనంగా అర్తిమళ్ల రమేష్ జన్మదినోత్సవం





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తి మళ్ళ రమేష్ జన్మదినోత్సవాన్ని పెదకూరపాడులో ఆదివారం ఏ ఆర్ యూత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మేదరమెట్ల సౌమిత్ మిత్రమండలి ఏర్పాటుచేసిన 60 కేజీల కేక్ ను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని కట్ చేసి రమేష్ కు పెట్టారు.ఈసందర్భంగా పంచాయితీ పారిశుధ్య కార్మికులకు,గ్రీన్ అంబాసిడర్లకు రమేష్ అందించిన స్వెటర్లను,పేద వర్తకులకు జి ఆర్ సి ఆర్ కె శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు గుత్త కవిత రాము సమకూర్చిన నాలుగు చక్రాలు నెట్టుడు బండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ రమేష్ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. ముందుగా టిడిపి జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని రమేష్ తో కేక్ కట్ చేయించి స్వీట్ పెట్టారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్,ఎంఎస్ఎమ్ఈ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ గుడిపూడి చినరాజు,మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం ఆంజనేయులు,బెల్లంకొండ రామ గోపాలరావు,గల్లా బాబురావు,వడ్లమూడి అప్పారావు,మక్కెన సాగర్, సర్పంచ్ గుడిపూడి రాజు, అంద్ర ప్రసాద్,వట్టికూటి శివరామకృష్ణయ్య,షేక్ అజ్ముల్ల,పాటిబండ్ల అర్లయ్య, గంగినేని లీలావతి,షేక్ ముంతాజ్,గల్లా శివ నాగరాజు, సరిపూడి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. పెదకూరపాడు లోని శివాలయంలో రమేష్ జన్మదిన పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.మండలంలోని పాటిబండ్ల కారుణ్య ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్తిమళ్ళ రాజశేఖర్,ఏరువా బాలిరెడ్డి, పాడిబండ్ల రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్ర పటం బహుకరించిన బిజెపి నాయకులు



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలకేంద్రమైన యడ్లపాడు గ్రామంలో 44 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపా టి పుల్లారావు చేతుల మీదగా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటం శాసనసభ్యులు పుల్లారావు కు బహుకరించగా ఆయన చిత్ర పటాన్ని సచివాలయంలో అలంకరించవలసినదిగా సచివాలయ సిబ్బంది నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో య డ్లపాడు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరా జు బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లా కోటేశ్వరరావు మహిళా మోర్చా నాయకురాలు నక్క వెంకట దుర్గా యడ్లపాటి హనుమంతు రాయుడు పోపూరి సుబ్బారావు నక్క నాగేశ్వరరావు దాట్ల అనిల్ కుమార్ ఐలవరపు రామారావు యేసు రత్నం మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తి వీడి సత్ప్రవర్తనతో మెలగాలి

**–పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్**




**మంగళగిరి, మేజర్ న్యూస్:**రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలగాలని పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ సూచించారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ లు తమ ప్రవర్తన మార్చుకుని సామాన్య జీవితాన్ని గడపాలన్నారు. కాదు కూడదని ఎవరైనా గొడవలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని, శాశ్వతంగా రౌడీషీట్ తెరిచి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి రౌడీ షీటర్ కదలికల పైన నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి వారం తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో హాజరు కావాలని స్పష్టం చేశారు.

## నేటి నుండి తెలుగు బాప్టిస్ట్ చర్చి శతాబ్ది ఉత్సవాల వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :**స్థానిక ఐతానగర్ లోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి శతాబ్ది ఉత్సవాల ప్రతిష్టారాదనా మహోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 26వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే ప్రతిష్టారాదన కార్యక్రమంలో రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ,వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ హెనీ క్రిస్టినా,మాజీ శాసనసభ్యులు శివకుమార్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని వారు తెలిపారు. రెవరెండ్ ఎం.జానుబాబు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్. కె.ప్రభుదాస్ వాక్య పరిచర్య చేస్తారని. అనంతరం ప్రేమా విందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టారాదన మహోత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## సత్య సాయిబాబా కు పోలీసుల నివాళి



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సత్య సాయి బాబా శత (100) జయంతి పురస్కరించుకుని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎస్బి డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహారి శ్రీనివాస్, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్బి డీఎస్పీ మాట్లాడుతూ ..సత్య సాయి బాబా కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అన్ని మతాలను సమానంగా చూసే దైవిక దృష్టికోణాన్ని బోధించిన మహనీయులు. “ఎవరిని బాధ పెట్టొద్దు అందరికీ సహాయం చేయండి” అనే మానవతా సందేశంతో చివరి శ్వాస వరకు సేవా విలువలను ఆచరణలో పెట్టిన ఉదాత్త వ్యక్తిత్వం ఆయనది. పుట్టపర్తిలో అంతర్జాతీయ ధ్యాన కేంద్రాన్ని స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించిన శ్రీ సత్య సాయి బాబా, దేశంలోని అనేక రాష్ట్రాలు మరియు విదేశాల్లో ఆశ్రమాలు, సేవా సంస్థలు స్థాపించి ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం, అహింస మార్గాలను ప్రబోధించారు. అలాగే రాయలసీమ ప్రాంతాల్లో శుద్ధి చేసిన తాగునీటి ప్రాజెక్టులను నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చడం, ఆధునిక వైద్యం ఉచితంగా అందించే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలు కాలేజీలను స్థాపించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు.

# ప్రమాదాల్లో జనసేన కార్యకర్తల్ని కోల్పోవడం బాధాకరం

## - బీమాతో మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఎమ్మెల్సీ కొణెదల నాగబాబు





**మంగళగిరి మేజర్ న్యూస్ :** సామాజిక కార్యక్రమాల్లో, పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలకంగా పని చేసిన కార్యకర్తలు ఊహించని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధను కలిగిస్తోందని, ప్రాణాలు తీసుకురాలేం కానీ మరణించిన వారి కుటుంబాలకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక భరోసా అందించడం తృప్తిగా అనిపిస్తుందని ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. ఆదివారం తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన 220 మంది క్రియాశీలక జనసైనికుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5లక్షల చొప్పున మొత్తం రూ.11 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... జనసేన పార్టీ కోసం స్వచ్ఛందంగా పని చేసిన జనసైనికులు, వీర మహిళల కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి బీమా సదుపాయం అందించి వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో వెలుగులు నింపడం అభినందనీయమన్నారు. జనసేన కార్యకర్తలు, వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కార్యకర్తల బాగు కోసమే ప్రథమంగా ఆలోచిస్తారని, ప్రమాద బీమా కొరకు రూ.కోట్లు తన వ్యక్తిగత సంపాదన వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ రోజు దాదాపు 220 మంది కార్యకర్తలకు రూ.11 కోట్ల ప్రమాద బీమా చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు శివశంకర్, రియాజ్, గాదె వెంకటేశ్వరరావు, గంజి చిరంజీవి, అమ్మి శెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# డోర్ నెంబర్ల పేరుతో దోపిడీ






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** అమ్మా.. ప్రభుత్వ పథకాలు రావాలంటే ప్రతి ఇంటికి ఈ డోర్ నెంబరు పెట్టుకోవాలని, ప్రభుత్వం తరపున వచ్చామని కొందరు వ్యక్తులు గ్రామాల్లో పర్యటిస్తూ అధికారికంగా నగదు వసూలు చేస్తున్నారు. చిన్న రేకుముక్క గోడ కు కొట్టి రూ.50 రూపాయలు వసూలు చేస్తున్న వైనమిది. ముప్పాళ్ల మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వం తరపున వచ్చామని కొంతమంది అనధికార వ్యక్తులు ఇంటింటికి తిరుగుతున్నారు. ఇంటిలో ఒకరిది ఆధార్ కార్డు తీసుకొని దానిపై ఉన్న ఇంటి నెంబర్ ను ఆ ప్లేట్ పై మార్కర్ తో రాసి.. ఆ ప్లేట్ ను గోడకు కొట్టి రూ.50 వసూలు చేస్తున్నారు. ఎవరు పంపించారు, ఎందుకు వచ్చారని స్థానికులు అడిగితే పంచాయతీ కార్యదర్శి ని అడగండి అని సమాధానం ఇస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎవరంటే పేరు తెలియదంటారు. ఎవరు పంపించారు అంటే గవర్నమెంట్ వారు పంపించారని, సత్తెనపల్లి లో మా సార్ ఉన్నారని సమాధానం ఇచ్చారు. వాస్తవం తెలుసుకొనేందుకు సదరు పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేస్తే వారు లిఫ్ట్ చేయటం లేదు.వచ్చిన వ్యక్తి ది ఆధార్ కార్డు చూపి ఫోన్ నెంబర్ ఇవ్వమంటే, మీకు ఇష్టమైతే నెంబర్ ప్లేట్ వేయించుకోండి,లేకపోతే లేదండి అంటూ దురుసుగా సమాధానం ఇచ్చి వేగంగా వెళ్ళిపోయారని స్థానికులు వివరించారు.

## భక్తి భావంతో సాగిన భగవద్గీత టాలెంట్ షో





**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు చౌడవరం "దం" దత్తనాథ క్షేత్రంలో ఆదివారం శ్రీ గణపతి సచ్చిదానంద భగవద్గీత టాలెంట్ షో భక్తి భావంతో సాగింది. మొత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్రాహ్మణి గ్రూప్, వాణి గ్రూప్, శారదా గ్రూప్, వాగ్దేవి గ్రూప్, వీణా గ్రూప్, శ్యామల గ్రూప్ అనే ఆరు గ్రూప్ ల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు గా మైసూర్ కి చెందిన భక్తులు వ్యవహరించారు. మైసూర్ నుండి స్వామీజీ వారు లైవ్ ద్వారా కొన్ని ప్రశ్నలు అడిగారు. పదంతో.... అక్షరంతో శ్లోకాలు చెప్పటం, నంబర్ నుంచి శ్లోకం... శ్లోకం నుంచి నంబర్, శ్లోక విలోమం, అంత్యాక్షరి తదితర అంశాల్లో పోటీలు జరిపారు. చివరిగా అందరు విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమాన్ని దత్తపీఠం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వెంకటరత్నం, బి ఎల్ కే కుమార్, రామ్ గోపాల్, బొంతు సీతారామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో వాలంటీర్లు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి పల్నాడు ఉత్సవాల్లో అపశృతి.. ఒక్కరు మృతి



**కారంపూడి మేజర్ న్యూస్ :** కరెంట్ విద్యుత్ వైర్ తెగిపడి.. ఒకరు మృతి, మరొకరు పరిస్థితి విషమంగా ఉందని. కారంపూడి పట్టణంలో గత నాలుగు రోజులు నుండి జరుగుతున్న పల్నాడు ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం ఉత్సవాలు ముగించుకునే సమయంలో వీరాచారివంతులు అనేక మంది వచ్చి ఉత్సవాల్లో భాగంగా నాగులేరులో స్నానం చేస్తుండగా విద్యుత్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు గమనించారు. మరొకరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. వీరిని నరసరావుపేట ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలిస్తున్నట్లు ఆచారవంతులు తెలిపారు.

# శ్రీశైల మల్లికార్జునుని దర్శించుకున్న

## - ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవదైన శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం పవిత్ర వాతావరణంలో భక్తి శ్రద్ధలతో స్వామివారిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు దర్శించుకున్నారు. శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం మహా దర్శనం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు సాంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి ప్రసాదాలు, తీర్థం, మంత్రాక్షతలు అందించి ఆశీస్సులు ఇచ్చారు. స్వామి మల్లికార్జునుడు, అమ్మవారు భ్రమరాంబిక దివ్య కృపతో నియోజకవర్గ ప్రజల సేవను మరింత ఉత్సాహంగా కొనసాగిస్తానని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. ఈ పవిత్ర దర్శన కార్యక్రమంలో సన్నిహితులు, నాయకులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. శ్రీశైల ఆలయం నుంచి తిరిగి వస్తూ భక్తులకు ప్రసాదాలు పంచి, స్వామి కృపాకటాక్షం అందరికీ కలగాలని ఆకాంక్షించారు.

# ఓవర్ లోడ్ తో తిరుగుతున్న 9 గూడ్స్ వాహనములపై కేసులు నమోదు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రవాణా శాఖ,గుంటూరు జిల్లా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఓవర్ లోడ్ తో తిరుగుతున్న గూడ్స్ వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ స్పెషల్ డ్రైవ్ లో అధిక మొత్తం లో కొల్లిపర రాజధాని ప్రాంతములలో రవాణా చేసే గూడ్స్ వాహనములపై 9 కేసులు నమోదు చేయడం జరిగింది. వీటిపై నాలుగు లక్షల పై చిలుక అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఓవర్లోడ్ తిరిగే గూడ్స్ వాహనములపై 193 కేసులు నమోదు చేయడం జరిగినది రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా మరిన్ని కేసులు నమోదు చేయడం జరుగు తుంది. కావున గూడ్స్ వాహన యజమా నులందరూ ఓవర్ లోడ్ తో వాహనములు తిరిగిన వాహనాల పై కేసులు నమోదు చేయబడి న్యాయ స్థానాలలో విచారణ నిమిత్తం కోర్టు ముందు ఉంచుతామని తెలుపడమైనది. కావున గూడ్స్ వాహన యజమానులందరూ తమ వాహనములలో అధిక బరువు తీసుకువెళ్లద్దని తెలుపడమైనది.

# రూ.2.50లక్షల విలువైన బంగారు గొలుసుల అపహరణ

**మంగళగిరి మేజర్ న్యూస్ :** నిద్రలో ఉండగా ఇద్దరు యువకుల మెడలో ఉన్న రెండు బంగారు గొలుసులు అపహరణకు గురైన ఘటన మంగళగిరి పట్టణంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు మంగళగిరిలోని ఓ దేవాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న ఫణి రాజేష్ తన స్నేహితుడు భానుతో కలిసి కార్తీక మాసం పూర్తి కావడంతో పార్టీ చేసుకున్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో బ్లాక్ నెంబర్ 22, గ్రౌండ్ ఫ్లోర్ 05 లో శనివారం రాత్రి నుండి మద్యం సేవిస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం పడుకొని సాయంత్రం 5 గంటలకు నిద్ర లేచే సమయానికి ఇద్దరు మెడలో ఉన్న బంగారు గొలుసులు మాయమైనట్లు గుర్తించారు. భాను మెడలో ఉన్న 12 గ్రాముల బంగారు గొలుసు, ఫణి రాజేష్ మెడలో ఉన్న 16 గ్రాముల బంగారు గొలుసు ఎవరో అపహరించుకపోయారని మంగళగిరి పట్టణ పోలీసులకు అదేరోజు రాత్రి ఫిర్యాదు చేశారు.

# నేటి దినపత్రిక సూర్య

## పల్నాడు జిల్లా ఆర్ సి ఇన్చార్జులు

| | |
|---|---|
| 1. నరసరావుపేట అర్బన్ నాగూర్ వలీ | : 9989165046, |
| రూరల్ మల్లికార్జున | : 9963310521, |
| 2. వినుకొండ, చైతన్య (RC) | : 9381968453, |
| 3. గురజాల, వెంకయ్య (RC) | : 8247265379, |
| 4. ఏసుబాబు సీనియర్ రిపోర్టర్ | : 9701250872, |
| 5. సత్తెనపల్లి, ఏలియా (RC) | : 9392231959, |
| 6. పెదకూరపాడు, బాజీ | : 9866815075, |
| 7. మాచర్ల, శేషు (RC) | : 8019394934, |
| 8. ఎడ్లపాడు, చిలకలూరిపేట మల్లికార్జున | : 8309237441. |

**ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116**

## శ్రీ వర్ల రామయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన

### - గురజాల శాసనసభ్యులు యరపతినేని




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ వర్ల రామయ్య పిడుగురాళ్ల పట్టణం 17వ వార్డులోని అయన నివాసమునకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేసి మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమానత్వమే... సాయితత్వం

### - తహసిల్దార్ నగేష్, ఎంపీడీవో రత్నం



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** విశ్వ సౌభాగ్యం, సకలజనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారని, అందుకే భగవాన్ సాయి సిద్ధాంతం విశ్వవ్యాప్తమైందని తహసిల్దార్ నగేష్, ఎంపిడిఓ రత్నం లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని కార్యాలయాల్లో సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రెవిన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగిన వేరువేరు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..." ప్రేమ తత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వమని" సత్యసాయి బాబా చాటిచెప్పారని వారు తెలిపారు. ముందుగా సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రెవిన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ కమిషనర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఈ నెల 24వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజలు శ్రీ సత్య సాయి బాబా చేసిన సేవలను స్మరించుకుంటూ, వారు చూపిన ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ సర్త్య సాయి బాబా జయంతి వేడుకలను ఎంతో ఘంగా నిర్వహిస్తూ, ఆయన చేసిన సేవలను మరియు ఆధ్యాత్మికతను కోట్ల మంది ప్రజలు స్మరించుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఆయన మన రాష్ట్రంలో వెనుకబడిన రాయల సీమ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఎన్నో గ్రామాలకు త్రాగు నీటి సరఫరా, విద్య, వైద్య సేవలను అందించారని తెలియచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఏంతో మంది ప్రజలు ఆయన చూపిన సేవ మరియు ఆధ్యత్మిక మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కావున ప్రజలు కూడా వారిని స్ఫూర్తి గా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని తెలియచేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పోరేటర్లు ఈరంటి వరప్రసాద్, వేముల జ్యోతి పద్మజ, ఇర్రి ధనలక్ష్మి, సాదు రాజేష్, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ బాలాజీ బాషా, పి.ఓ సింహాచలం, వివిధ విభాగాల సూపరింటెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతి మార్గం చూపిన సత్యసాయి బోధన

### - రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు.

కార్యక్రమం లో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ గుంటూరు నగర మున్సిపల్ కమీషనర్ పులి శ్రీనివాసులు, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రపంచానికి చూపిన మార్గం సేవ, శాంతి, ప్రేమ. ఆయన సేవా సిద్ధాంతం ప్రతి మనిషిలో మానవతా విలువలను పెంపొందింప చేసే మహోన్నత శక్తి అన్నారు. సాయి బాబా చెప్పిన "మానవ సేవే.. మాధవ సేవ" అనే సిద్ధాంతాన్ని మనం జీవితాంతం అనుసరిస్తే సమాజం మరింత మార్గదర్శకంగా ముందుకు సాగుతుందని అన్నారు. శ్రీ సత్యసాయి బాబా సంస్థలు దేశవ్యాప్తంగా చేస్తున్న విద్యా, వైద్య, సేవా కార్యక్రమాలు అపారమైనవి మన్నవ మోహనకృష్ణ అన్నారు.